నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

గురువారం 5 అక్టోబర్ 2023
THURSDAY, OCTOBER 5, 2023
SANGAREDDY
పేజీలు : 12
PAGES


మెదక్ జిల్లాలో..

- నేడు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్న మంత్రి హరీశ్‌రావు
- రూ.180 కోట్లతో మెడికల్ కాలేజీకి శంకుస్థాపన
- జిల్లా గ్రంథాలయం, సఖీ కేంద్రం, అర్బన్ పీహెచ్‌సీల ప్రారంభం
- అన్ని ఏర్పాట్లు చేసిన యంత్రాంగం
- కార్యక్రమాలను విజయవంతం చేయాలి : మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



మెదక్‌లో ప్రారంభానికి సిద్ధమైన సఖీ కేంద్రం

# అభివృద్ధి.. జాతర

## మెదక్‌లో రూ.262 కోట్లతో ప్రగతి పనులు


ప్రారంభానికి సిద్ధమైన మెదక్ జిల్లా కేంద్రంలోని గ్రంథాలయం




మెదక్‌లో మెడికల్ కళాశాల నిర్మాణానికి భూమిపూట చేయనున్న స్థలం

**స్వరాష్ట్రంలో మెదక్‌లో అభివృద్ధి పరుగులు తీస్తున్నది.** కోట్లాది రూపాయలతో అభివృద్ధి జరుగుతుండడంతో ప్రజలకు మౌలిక వసతులు సమకూరుతున్నాయి. సమైక్య రాష్ట్రంతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రం వచ్చాక మెదక్ జిల్లా అనేక రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధించింది. ఇదే కోవలో నేడు మెదక్ జిల్లాకేంద్రంలో రూ.262 కోట్లతో పలు అభివృద్ధి పనులకు మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. మెదక్‌లో రూ.180 కోట్లతో మెడికల్ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. మెదక్ మున్సిపాలిటీలో సీఎం ప్రత్యేక నిధి నుంచి రూ.50 కోట్లు, టీయూఎఫ్ఐడీసీ నుంచి రూ.20 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. నూతనంగా నిర్మించిన జిల్లా గ్రంథాలయ భవనాన్ని ప్రారంభిస్తారు. రూ.7.80 కోట్లతో మెదక్‌లోని దాయర రోడ్డు పనులను ప్రారంభిస్తారు. అర్బన్ పీహెచ్‌సీ రూ.1.43 కోట్లు, రూ.50 లక్షలతో నిర్మించిన సఖీ కేంద్రాన్ని ప్రారంభిస్తారు. వెల్‌కం బోర్డు చౌరస్తా నుంచి మెదక్ చర్చి ప్రాంగణం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తారు. మెదక్ చర్చి ప్రాంగణంలో ఏర్పాటు చేసే బహిరంగ సభలో మంత్రి హరీశ్‌రావు పాల్గొని ప్రసంగిస్తారు. దీనికోసం అన్ని ఏర్పాట్లు చేశారు.

- మెదక్, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ)

# లెక్క తేలింది

## ఓటరు జాబితా విడుదల

- సంగారెడ్డి జిల్లాలో 13,55,958 మంది ఓటర్లు
- మహిళల కంటే పురుష ఓటర్లు అధికం
- పురుష ఓటర్లు 6,83,076, మహిళా ఓటర్లు 6,72,757
- ఎన్ఆర్ఐ ఓటర్లు 74 మంది, సర్వీసు ఓటర్లు 354
- జిల్లాలో 30-39 వయస్సు ఓటర్లు అత్యధికం
- సంగారెడ్డి జిల్లాలో మొత్తం 1594 పోలింగ్ కేంద్రాలు
- మెదక్ జిల్లాలో 4,34,275 మంది ఓటర్లు
- మెదక్ నియోజకవర్గంలో 2,14,064
- నర్సాపూర్ నియోజకవర్గంలో 2,20,211
- జిల్లాలో మహిళా ఓటర్లు 14,440 మంది అధికం

8



**సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో ఓటర్ల సంఖ్య తేలింది.** ఎన్నికల కమిషన్ బుధవారం తుది ఓటరు జాబితాను వెలువరించింది. సంగారెడ్డి జిల్లాలో పురుష ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉంది. జిల్లాలో మొత్తం ఓటర్ల సంఖ్య 13,55,958కు చేరుకుంది. గత ఎన్నికలతో పోలిస్తే ఓటర్ల సంఖ్య పెరిగింది. మెదక్ జిలాల్లో ఓటర్లు 4,34,275 మంది ఉన్నట్లు తేలింది. గత ఆగస్టులో ప్రకటించిన ఓటరు జాబితా ప్రకారం జిల్లా ఓటర్లు 4,16,680 మంది ఉండగా.. ప్రస్తుతం 4,34,275 మందికి పెరిగింది. జిల్లాలో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. కలెక్టరేట్లు, ఆర్డీవో, తహసీల్ కార్యాలయాలు, నియోజవర్గ కేంద్రాలు, పోలింగ్ బూతుల్లో ఓటర్ల జాబితాను ప్రకటించనున్నారు.

- సంగారెడ్డి/ మెదక్, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ)

# గ్రామాల అభివృద్ధికి పెద్దపీట


గోమారంలో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి

- నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి
- రూ. 20 కోట్లతో డబుల్ బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన
- రూ. 1.76 కోట్లతో సీసీరోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సామాజిక భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన
- మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ
- యువకులకు స్పోర్ట్స్ కిట్లు అందజేత

8

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో..

# ప్రజల బతుకులు ఆగం

- బీఆర్ఎస్ పాలనలో సుభిక్షం
- జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్ రెడ్డి, అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్
- వట్‌పల్లి మండలంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం
- అభివృద్ధి చేసే బీఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టాలని పిలుపు
- కార్యకర్తలు ప్రజలతో మమేకం కావాలని పిలుపు

2


అందోల్ : మర్వెల్లిలో సబ్‌సెంటర్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మంజుశ్రీజైపాల్‌రెడ్డి, క్రాంతి కిరణ్, మఠం భిక్షపతి